| Self Assessment Model Paper 1 (2024-25) | |
|---|---|
| Telugu - Grade 6 (Dt: 28.08.2024) | |
| **Q. No.** | **Correct Answer/Rubric** |
| 1 | D |
| 2 | A |
| 3 | C |
| 4 | D |
| 5 | B |
| 6 | A |
| 7 | B |
| 8 | D |
| 9 | B |
| 10 | C |
| 11 | 1. అమ్మను మించిన  దైవం లేదు. 2. పెద్దలు చెప్పిన మంచి మాటలు వినాలి. ఇలా రెండు పదాలను ఉపయోగించి అక్షర దోషాలు లేకుండా సొంతమాటలలో రెండు అర్థవంతమైన వాక్యాలు రాసినచో వాక్యానికి 1 మార్కు చొప్పున గరిష్ఠంగా 2 మార్కులు ఇవ్వవలెను. రెండు పదాలను ఉపయోగించి అర్థవంతమైన వాక్యాలు అక్షర దోషాలతో రాసిన 0.50 మార్కు తగ్గించి 1.50  మార్కులు ఇవ్వాలి. కేవలం ఒక్క పదాన్ని ఉపయోగించి అక్షర దోషాలు లేకుండా సరైన వాక్యం రాసినచో 1 మార్కు ఇవ్వాలి. |
| 12 | అమ్మే మనకు ప్రత్యక్ష దైవం. ప్రేమకు ప్రతిరూపం అమ్మ. అమ్మ వంటి దేవత ఈ భూమి మీద లేదు. అమ్మ అనే పిలుపులో ఎంతో మాధుర్యం ఉంది. అమ్మ మాట్లాడే మాటల్లో అమృతం చిందుతుంది. ఇలా సరైన సమాధానం సొంత మాటలలో అక్షర దోషాలు లేకుండా రాసినచో పూర్తి మార్కులు ఇవ్వాలి. ప్రతి 8 అక్షర దోషాలకు 0.50 మార్కు చొప్పున గరిష్ఠంగా 0.50 మార్కు తగ్గించాలి. |
| 13 | 1. బండిలో నుండి  ఏం కింద పడింది  ?  2. గురువుగారికి  కోపం ఎందుకు వచ్చింది ? ఇలా పేరా ఆధారంగా ఏవైనా రెండు అర్థవంతమైన ప్రశ్నలు తయారు చేసినచో ప్రశ్నకు ఒక మార్కు చొప్పున గరిష్ఠంగా 2 మార్కులు కేటాయించవలెను.  ప్రతి 8 అక్షరదోషాలకు 0.50 మార్కు చొప్పున  గరిష్టంగా 0.50  మార్కు తగ్గించవలెను. |
| 14 | నాన్న తన కుటుంబం కోసం, కుటుంబంలోని వారిని సంతోషంగా ఉంచడం కోసం ఎన్ని కష్టాలు వచ్చినా ఎదుర్కొంటాడు. పిల్లల భవిష్యత్తు కోసం కృషిచేస్తాడు. పిల్లలకు క్రమ శిక్షణ నేర్పుతూ వారు ఏదైనా తప్పు చేస్తే సరిదిద్దుతాడు.  పిల్లల విజయం తన విజయంగా భావిస్తాడు. నాన్న గొప్పతనాన్ని వివరించడానికి మాటలు సరిపోవు. ఈ విధంగా ప్రశ్నకు  తగిన సమాధానాన్ని అక్షర దోషాలు లేకుండా కనీసం 4 వాక్యాలు రాసినచో వాక్యానికి 0.5 మార్కు చొప్పున 2 మార్కులు ఇవ్వాలి. ప్రతి 8 అక్షర దోషాలకు  0.5 మార్కు చొప్పున గరిష్ఠంగా 0.5 మార్కు తగ్గించాలి. |
| 15 | ఒకరోజు నేను పాఠశాలకు వెళ్తుండగా దారిలో ఒక బండి వేగంగా వచ్చి, నా మిత్రుని సైకిల్ ని ఢీ కొట్టింది. దాంతో అతను కిందపడ్డాడు. దెబ్బలు బాగా తగిలాయి. వెంటనే నేను నా స్నేహితునికి సాయంచేసి  అటుగా వెళ్తున్న ఆటోను ఆపి అందులో  ఎక్కించి,  అక్కడికి దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తీసుకు వెళ్ళాను. డాక్టరుగారు ప్రథమ చికిత్స చేశారు. ఈలోగా నా స్నేహితుని తల్లిదండ్రులు కూడా వచ్చారు. నేను చేసిన సహాయానికి వారు నన్ను ఎంతగానో మెచ్చుకున్నారు. ఇంకా మా ఉపాధ్యాయులు, డాక్టరుగారు కూడా మెచ్చుకున్నారు.  ఇతరులకు సహాయం చేస్తే సహాయం పొందిన వారేకాక అందరూ మెచ్చుకుంటారని నాకప్పుడే తెలిసింది. చాలా ఆనందం కలిగింది. ఇలా ఇచ్చిన ప్రశ్నకు తగిన సమాధానాన్ని అక్షర దోషాలు లేకుండా కనీసం 4 వాక్యాలు రాయాలి. అలా రాసిన వాక్యానికి 0.5 మార్కు చొప్పున 4 వాక్యాలకు 2 మార్కులు ఇవ్వవలెను. ప్రతి 8 అక్షర దోషాలకు 0.5 మార్కు చొప్పున  గరిష్ఠంగా 0.5 మార్కు తగ్గించవలెను. |

| Self Assessment Model Paper 1 (2024-25) | |
|---|---|
| **Telugu - Grade 7 (Dt: 28.08.2024)** | |
| **Q. No.** | **Correct Answer/Rubric** |
| 1 | B |
| 2 | C |
| 3 | D |
| 4 | D |
| 5 | B |
| 6 | A |
| 7 | B |
| 8 | D |
| 9 | B |
| 10 | A |
| 11 | 1.రాజు, విక్రమార్కుడు గొప్ప భూపాలుడు( రాజు ) . 2.దుప్పటి, అమ్మ నాకు కంబళి( దుప్పటి ) కప్పింది. ఇలా ఈ పదాలకు అర్థాలు రాసి అక్షర దోషాలు లేకుండా అర్థవంతంగా రెండు వాక్యాలు తమ సొంత మాటలలో రాయవచ్చు. అలా రాసిన ఒక్కొక్క దానిలో అర్థానికి 0.50 మార్కు, వాక్యానికి 0.50 మార్కు చొప్పున రెండు వాక్యాలకు గరిష్ఠంగా రెండు మార్కులు ఇవ్వాలి. ప్రతి 8 అక్షర దోషాలకు 0.50 మార్కు చొప్పున గరిష్టంగా 0.50 మార్కు తగ్గించాలి. |
| 12 | 1. అబ్బా ( అవ్యయము ) 2. సీత ( నామవాచకం ) 3. కమ్మగా ( విశేషణం ) 4. వెళ్ళి ( క్రియ ) ఇలా ఖాళీలలో సరైన పదాన్ని ఉంచి, అది ఏ భాషాభాగమో రాసినచో ఒక్కొక్క దానికి 0.50 మార్కు చొప్పున రెండు మార్కులు ఇవ్వాలి. ఏ భాషాభాగాలో రాయకుండా కేవలం సరైన పదాలతో 4 ఖాళీలు మాత్రమే పూరించిన 1 మార్కు మాత్రమే ఇవ్వాలి. |
| 13 | నేర్చుకున్న పాఠం ఆధారంగా ఇచ్చిన సందర్భానికి తగిన సంభాషణలు అక్షర దోషాలు లేకుండా రాసినచో ఒక్కొక్క వాక్యానికి 0.50 మార్కు చొప్పున గరిష్ఠంగా 2 మార్కులు ఇవ్వాలి. ప్రతి 8 అక్షర దోషాలకు 0.50 మార్కు చొప్పున గరిష్ఠంగా 0.50 మార్కు తగ్గించాలి. |
| 14 | ఈ సృష్టిలో అమ్మ ప్రేమతో సమానమైనది ఏదీ లేదు. తాను ఎన్ని కష్టాలు అయినా పడుతుంది కానీ పిల్లలకు చిన్న కష్టం కూడా రానివ్వదు. పిల్లలకు మంచి మాటలు చెబుతూ వారిని మంచి దారిలో పెడుతుంది. పిల్లలు భయపడితే ధైర్యం చెబుతుంది. బాధపడుతుంటే ఓదార్చుతుంది. పిల్లలకు కావలసినవన్నీ సమకూరుస్తుంది. అమ్మ ప్రేమను గురించి చెప్పడానికి మాటలు సరిపోవు. ఇలా ప్రశ్నకు తగిన సమాధానాన్ని అక్షర దోషాలు లేకుండా కనీసం 4 వాక్యాలు రాసినచో వాక్యానికి 0.50 మార్కు చొప్పున గరిష్ఠంగా 2 మార్కులు ఇవ్వాలి, ప్రతి 8 అక్షరదోషాలకు 0.50 మార్కు చొప్పున గరిష్ఠంగా 0.50 మార్కు తగ్గించాలి. |
| 15 | 1. చిత్రంలోని అమ్మాయికి రెండు చేతులూ లేవు. 2. ఆ అమ్మాయి కాలి వేళ్ళతో కలం పట్టుకొని పుస్తకంలో రాస్తుంది. 3.ఆ అమ్మాయి తన వైకల్యానికి చింతించకుండా ఆత్మవిశ్వాసంతో చదువుకుంటుంది. 4. లక్ష్యాన్ని నెరవేర్చు కోవడానికి సంకల్పబలం ముఖ్యం అని ఈ చిత్రం ద్వారా నేను తెలుసుకున్నాను. ఇలా చిత్రమును గురించి సొంత మాటలలో 4 వాక్యాలు అక్షరదోషాలు లేకుండా రాసినచో వాక్యానికి 0.50 మార్కు చొప్పున గరిష్ఠంగా 2 మార్కులు ఇవ్వాలి. ప్రతి 8 అక్షరదోషాలకు 0.50 మార్కు చొప్పున గరిష్టంగా 0.50 మార్కు తగ్గించాలి. |

| Self Assessment Model Paper 1 (2024-25) | |
|---|---|
| **Telugu - Grade 8 (Dt: 28.08.2024)** | |
| **Q. No.** | **Correct Answer/Rubric** |
| 1 | B |
| 2 | D |
| 3 | C |
| 4 | B |
| 5 | B |
| 6 | B |
| 7 | D |
| 8 | C |
| 9 | C |
| 10 | A |
| 11 | 1. పుత్రుడు, సుతుడు, కొడుకు ఇలా ఇచ్చిన పదానికి సరైన సమానార్థక పదాలు రాయాలి. 2.కొమరుడు 3. భువనేశ్వరీ దేవి తన కుమారునికి ఎన్నో కథలు చెప్పేది. 4. కుమారులు ఇలా సరైన సమాధానం రాసినచో ఒక్కొక్క దానికి 0.50 మార్కు చొప్పున గరిష్ఠంగా 2 మార్కులు ఇవ్వాలి. అక్షర దోషాలకు గరిష్ఠంగా 0.50 మార్కు తగ్గించాలి. |
| 12 | కాలం గడిచిపోతే దానిని గతం అంటారు. గడిచిన కాలం తిరిగిరాదు. కాలం విలువైంది. వృథా చేయరాదు. కాలానుగుణంగా విలువైన విద్యను నేర్చుకోవాలి. అప్పుడే జీవితం పరిపూర్ణమౌతుంది. ఇలా అక్షరదోషాలు లేకుండా పూర్తి భావం సొంత మాటలలో రాసినచో 2 మార్కులు ఇవ్వాలి. ప్రతి 8 అక్షర దోషాలకు 0.50 మార్కు చొప్పున గరిష్టంగా 0.50 మార్కు తగ్గించాలి. |
| 13 | రాజారావు, రోశయ్యలలో రోశయ్య వ్యక్తిత్వం చాలా గొప్పదని చెప్పవచ్చు ఎందుకంటే తమ కుమారుడైన వీర సైన్యంలో చేరుతానంటే తల్లి భయపడుతుంది. కానీ యువకులు దేశం కోసం, ప్రజల కోసం పాటుపడాలని రోశయ్య అంటాడు. అంతేకాక దేశానికి సేవ చేయడం కన్నా గొప్ప ఇంకేమీ లేదని కొడుకుని అభినందించి సైన్యంలో చేరమని చెబుతాడు.<br>రాజారావు పుత్ర వ్యామోహంతో తన కుమారుని సైన్యంలోకి పంపలేదు. చదువుకున్న వ్యక్తి అయినప్పటికీ దేశం కోసం ఏమాత్రం ఆలోచించలేదు. కానీ రోశయ్య మాత్రం దేశభక్తిని ప్రదర్శించాడు కనుక రోశయ్య వ్యక్తిత్వం గొప్పది. ఇలా ప్రశ్నకు సరైన సమాధానం అక్షర దోషాలు లేకుండా కనీసం 4 వాక్యాలు రాయాలి. వాక్యానికి 0.50 మార్కు చొప్పున గరిష్ఠంగా 2 మార్కులు ఇవ్వాలి. ప్రతి 8 అక్షర దోషాలకు 0.50 మార్కు చొప్పున గరిష్ఠంగా 0.50 మార్కు తగ్గించాలి. |
| 14 | మాటే మనిషికి నిజమైన ఆభరణం. మధురంగా మాట్లాడటం వలన సమాజంలో గౌరవ మర్యాదలు లభిస్తాయి. మృదు భాషణంతో ఎదుటివారిని ఆకట్టుకోవచ్చు. పేరు ప్రఖ్యాతులు అందుకోవచ్చు. ప్రజలలో మన పట్ల నమ్మకం కలిగించవచ్చు మరియు మంచి సంబంధాలు పెంపొందించవచ్చు. మంచి మాటలతో శత్రువులను సైతం మిత్రులుగా మార్చుకోవచ్చు. అందుకే మనం ఎదుటివారి హృదయానికి హత్తుకునే విధంగా మాట్లాడడం అలవరుచుకోవాలి. ఈ విధంగా ప్రశ్నకు తగిన సమాధానం అక్షరదోషాలు లేకుండా కనీసం 4 వాక్యాలు రాసినచో పూర్తి మార్కులు ఇవ్వాలి. ప్రతి 8 అక్షర దోషాలకు 0.50 మార్కు చొప్పున గరిష్ఠంగా 0.50 మార్కు తగ్గించాలి. |
| 15 | మన రాష్ట్ర అభివృద్ధికి నదులే ప్రధానమైనవి. ఇవి రాష్ట్రంలోని భూములను సస్యశ్యామలం చేసి, భారతదేశానికి ఆంధ్రప్రదేశ్ ను అన్నపూర్ణగా మార్చాయి. ఆర్థిక, సామాజిక రంగాలలో మన అభివృద్ధికి ఇవి ఎంతగానో తోడ్పడుతున్నాయి. ఈ నదులన్నీ తెలుగుతల్లికి అందాన్ని తెచ్చాయి. తెలుగువారికి సుఖాన్ని ఇచ్చాయి. ఇలా అక్షర దోషాలు, వ్యాకరణ దోషాలు లేకుండా ప్రశ్నకు తగిన సమాధానాన్ని కనీసం 4 వాక్యాలలో రాసినచో వాక్యానికి 0.50 మార్కు చొప్పున గరిష్ఠంగా 2 మార్కులు ఇవ్వాలి. ప్రతి 8 అక్షరదోషాలకు 0.50 మార్కు చొప్పున గరిష్ఠంగా 0.50 మార్కు తగ్గించాలి. |